క్లుప్తంగా

గురప్పనాయుడు మృతికి హర్షిత్‌రెడ్డి నివాళి



గురప్పనాయుడుకి నివాళులర్పిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

తిరుపతి మంగళం: మంగళం తిరుమలనగర్ పంచాయతీలోని వార్డు మెంబర్ భారతి భర్త గురప్పనాయుడు మృతికి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి నివాళులర్పించారు. ఆదివారం తిరుమలనగర్ పంచాయతీ తుడా క్వార్టర్స్‌లోని వార్డు మెంబర్ భారతి నివాసానికి చేరుకుని ఆమె భర్త గురప్పనాయుడు మృతికి హర్షిత్‌రెడ్డి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. మీ కుటుంబానికి తాము అండగా ఉంటామని హర్షిత్‌రెడ్డి ధైర్యం చెప్పారు. హర్షిత్‌రెడ్డితో పాటు పార్టీ డివిజన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, తిరుమలనగర్ పంచాయతీ ఇన్‌చార్జ్ గుండ్రాజు శివశంకర్‌రాజు, యువనాయకుడు గుండ్రాజు వంశీకృష్ణ ఉన్నారు.

పోలీసులు సేవలు చిరస్మరణీయం



ఉద్యోగ విరమణ పొందిన వారిని సత్కరిస్తున్న ఎస్పీ కృష్ణకాంత్ పటేల్

తిరుపతి క్రైమ్: పోలీసులుగా నిరంతరం ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ తెలిపారు. ఆదివారం తిరుపతి జిల్లాలో పనిచేస్తూ ఏఆర్ ఎస్ఐ తులసీదాస్, హెడ్ కానిస్టేబుళ్లు భాస్కర్ నాయుడు, సుబ్రమణ్యంరెడ్డి ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో వారిని జిల్లా ఎస్పీ ఘనంగా సత్కరించారు.

మోస్ట్ పాపులర్ రెస్టారెంట్ చిల్లీస్



చిల్లీస్ అధినేత అంజికి అవార్డును ప్రదానం చేస్తున్న రెడ్‌ఎఫ్‌ఎం ప్రతినిధి

తిరుపతి కల్చరల్: తిరుపతి హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ నగర అధ్యక్షుడు, చిల్లీస్ రెస్టారెంట్ అధినేత అంజిని రెడ్ ఎఫ్‌ఎం యాజమాన్యం మోస్ట్ పాపులర్ రెస్టారెంట్ ఇన్ తిరుపతి అవార్డుతో ఘనంగా సత్కరించింది. చిల్లీస్ అంజికి ఈ వార్డు రావడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రెడ్ ఎఫ్‌ఎం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

సిద్ధ ఆయుర్వేద యోగ ఉచిత వైద్య శిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న సిద్ధ ఆయుర్వేద వైద్యులు

తిరుపతి కల్చరల్: సేవా భారతి స్వచ్ఛంద సంస్థ, కేసువ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో రైల్వేకాలనీలోని సరస్వతి శిశుమందిర్‌లో ఆదివారం కేరళ రాష్ట్రం నుంచి విచ్చేసిన సిద్ధ ఆయుర్వేద వైద్యులతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి విచ్చేసిన వారికి వైద్యులు వెన్ను నొప్పి, మోకాళ్ల నొప్పి, మెడ, భుజాలు, కీళ్ల నొప్పులు, పక్షవాతం, కడుపు నొప్పి, గ్యాస్ సమస్య, వినికిడి లోపం తదితర ఆరోగ్య సమస్యలున్న వారిని పరీక్షించి వైద్య చికిత్సలు అందించారు. సేవా భారతి సమితి సభ్యులు కీర్తి వెంకయ్య, మునిరత్నం, చంద్రారెడ్డి, హేమంత్‌కుమార్, రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మునిక్రిష్ణ యాదవ్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎంపిక



ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: తిరుపతి మహానగర ఆర్య వైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎంపిక చేశారు. ఈ మేరకు ఎంఆర్‌పల్లి వైదిక భవన్‌లో ఆ సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఇందులో భాగంగా తిరుపతి మహానగర ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడిగా పామిడి సత్యనారాయణ శెట్టి, కార్యదర్శిగా కొండూరు మహేష్, కోశాధికారిగా ఎస్.శిరీష మంజునాథ్, సహాయ కోశాధికారిగా కామిశెట్టి కృష్ణమూర్తి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ప్రస్తుత సంఘం అధ్యక్షుడు పసుపర్తి గోపినాథ్‌ను గౌరవాధ్యక్షుడిగా కొనసాగిస్తూ నూతన కమిటీని ఎన్నుకున్నారు.

శ్రీవారి దర్శనానికి 24 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు నిండిపోవడంతో భక్తులు సేవా ఏటీసీహెచ్ వరకు బారులు తీరారు.శుక్రవారం అర్ధరాత్రి వరకు 79,907 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 34,037 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారికి హుండీ ద్వారా రూ.4.05 కోట్ల ఆదాయం వచ్చింది.

సంక్షేమమే పరమావధిగా జగనన్న పాలన

- చంద్రబాబు ఎన్ని కుటిల రాజకీయాలు చేసినా గెలుపు జగనన్నదే..
- జగనన్న పథకాలతో ఏ గడపకు వెళ్లినా విశేష ఆదరణ లభిస్తోంది
- 28, 32 డివిజన్లలో జోరుగా ఎమ్మెల్యే భూమన ఎన్నికల ప్రచారం



28, 32 డివిజన్లలో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం: తిరుపతి 28, 32వ డివిజన్లలో ఆదివారం కార్పొరేటర్లు తిరుత్తణి శైలజ, తిరుత్తణి వేణుగోపాల్, పొన్నాల చంద్ర, దొరైరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో ఆయా వార్డులలో ఏ ఇంటికి వెళ్లినా హారతులు పట్టి గుమ్మడికాయలతో దిష్టి తీసి స్థానిక ప్రజలు భూమన కరుణాకరరెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవడమే తమ లక్ష్యంగా ఉన్నామని ఆయా వార్డుల ప్రజలు చెప్పారు. తిరుపతిలో ఇంత అభివృద్ధి చేసిన భూమన అభినయ్ రెడ్డే మాకు ఎమ్మెల్యే అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగున్నరేళ్ల పాలనలో ప్రజా సంక్షేమం, అభివృద్ధే పరమావధిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారన్నారు. చంద్రబాబు ఎన్ని పొత్తులు పెట్టుకుని, ఎంతమందితో జతకట్టి వచ్చినా జగనన్న ఎన్నికల్లో విజయడంకా మోగిస్తారన్నారు. రాష్ట్ర ప్రజలకు మంచి చేశాడు కాబట్టే జగనన్న సింగిల్‌గానే ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడని, ప్రజలంతా జగనన్నకే మద్దతుగా ఉన్నారన్నారు. 14ఏళ్లల్లో చంద్రబాబు చేయలేని, అందించలేని సంక్షేమ పథకాలు, అభివృద్ధిని నాలుగున్నరేళ్లల్లోనే చేసి చూపిన మగాడు జగనన్న అని కొనియాడారు. చంద్రబాబు మాయ మాటలు నమ్మితే సంక్షేమ పథకాలు రావని హెచ్చరించారు.

అభినయ్‌ని గెలిపించండి

ఎన్నడూ లేనంతగా భూమన అభినయ్‌రెడ్డి డిప్యూటీ మేయర్‌గా తిరుపతిలో అభివృద్ధి చేశాడని, నగర ప్రజలంతా ఆయనకు ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి కోరారు. తనకు కూడా రాని ఆలోచనలు చేసి తిరుపతి అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకుని సర్వాంగ సుందరంగా మార్చాడన్నారు. 22 మాస్టర్‌ప్లాన్ రోడ్లను ఏకధాటిగా నిర్మించడం అంటే సామాన్యమైన విషయం కాదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, దొరైరాజ్, పాముల రమేష్‌రెడ్డి, దేవదానం, కంకణాల రమేష్, తిరుమల మునిరెడ్డి, బెల్లం రమేష్, గంగమ్మ ఆలయ చైర్మన్ కట్టా గోపీయాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నైనారు మధుబాల, కార్పొరేటర్లు ఆరణి సంధ్య, దూది కుమారి, ఆదిలక్ష్మి, కల్పనాయాదవ్, కోటేశ్వరమ్మ, నాయకులు విజయరెడ్డి, తొండమనాటి వెంకటేష్‌రెడ్డి, ఆనంద్, సయ్యద్ షఫీ అహ్మద్‌ఖాదరీ, కడపగుంట అమరనాథ్‌రెడ్డి, పెరుగు బాబూయాదవ్, చింతా రమేష్, తాళ్లూరి ప్రసాద్, పునీత, శాంతారెడ్డి, గీతాయాదవ్ పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా పండ్ల వ్యాపారికి కరపత్రాలను ఇస్తున్న ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష



ఎమ్మెల్యే కరుణాకరరెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న కార్పొరేటర్ పొన్నాల చంద్ర



గడప గడపలో ఎమ్మెల్యేకి హారతులు

పారిజాత పర్వం చిత్రం యూనిట్ సందడి



పారిజాత పర్వం చిత్రం హీరోయిన్ శ్రద్ధాదాస్ తదితరులు

తిరుపతి కల్చరల్: పారిజాత పర్వం చిత్రం యూనిట్ ఆదివారం తిరుపతిలో సందడి చేసింది. ఆ చిత్రం విడుదల నేపథ్యంలో తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఓ ప్రైవేట్ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పారిజాతపర్వం చిత్రం విశేషాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఈ చిత్రం హీరోలు చైతన్య, వైవా హర్ష మాట్లాడుతూ కిడ్నాప్ డ్రామా, క్రైంతో నడుస్తూ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించే చిత్రమని తెలిపారు. సినిమా ఈ నెల 19వ తేదీన దేశవ్యాప్తంగా విడుదలవుతోందని తెలిపారు. సినిమా హీరోయిన్ శ్రద్ధాదాస్ మాట్లాడుతూ కొంత గ్యాప్ తర్వాత తెలుగు సినిమాలో పూర్తి స్థాయిలో తాను నటించానన్నారు. అనంతరం అభిమానుల సెల్ఫీలతో చిత్రం యూనిట్ సందడి చేశారు.

సుపరిపాలనకు పట్టం కట్టేందుకు సిద్ధం

- ఆత్మీయతను పంచుతూ వైఎస్ఆర్ సీపీని ఆదరిస్తున్న జనం



ఆత్మీయ సమావేశానికి హాజరైన ప్రజలు

తిరుపతి మంగళం: దేశ రాజకీయ చరిత్రలోనే ఏ నాయకుడూ అందించలేనన్ని సంక్షేమ పథకాలతో సుపరిపాలన అందించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే తిరిగి పట్టం కట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని వైఎస్ఆర్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. నగరంలోని కురవ, కురబలతో, ఆర్యవైశ్యులు, తిరుపతి 7వ డివిజన్‌లోని ప్రజలతో వేర్వేరుగా ఆదివారం భూమన అభినయ్‌రెడ్డి ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఎన్నడూ లేనంతగా తిరుపతి నగరంలో అభినయ్‌రెడ్డి చేసిన అభివృద్ధికి నగర ప్రజలంతా ఆత్మీయతను పంచుతూ అక్కున చేర్చుకుంటున్నారు. రాజకీయ చరిత్రలోనే ప్రజలు స్వచ్ఛందంగా ఆత్మీయ సమావేశాలు నిర్వహించి ఆదరించడం విశేషం. ఆలోచనపరుడు, మేధస్సు కలిగిన వ్యక్తి తమకు నాయకుడిగా, ఎమ్మెల్యేగా ఉంటే తిరుపతి అభివృద్ధితోపాటు తమ బతుకులు ఎంతో బాగుంటాయి అభినయ్ అన్నా అంటూ ఆత్మీయ సమావేశంలో పలువురు స్పష్టం చేశారు. ఇన్నేళ్లల్లో తిరుపతిని ఇంతలా అభివృద్ధి చేసిన నాయకుడేలేడన్నారు. గతంలో ప్రతి నాయకుడు వారి స్వార్థం, లబ్ధి చూసుకున్నారే తప్ప ప్రజా సంక్షేమం కోసం కానీ, తిరుపతి అభివృద్ధి కోసం కానీ ఆలోచించలేదన్నారు. రానున్న ఎన్నికల్లో అభినయ్‌కి ఓట్లు వేసి గెలిపించుకోవడానికి తామంతా సిద్ధంగా ఉనాన్నామన్నారు. ఈ సందర్భంగా అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలో పుట్టి పెరిగిన బిడ్డగా మంచి చేయాలన్న ఆలోచన, అభివృద్ధి చేయాలన్న తపనతో రాత్రింబవళ్లు శ్రమించి నగరాన్ని అభివృద్ధి చేశానన్నారు. శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులంతా తిరుపతి వైపు చూసేలా అభివృద్ధి చేశామన్నారు. అనేక విధాలగా అభివృద్ధి చేశాకే ప్రజల్లోకి ధైర్యంగా వచ్చి ఓట్లు అడుగుతున్నానన్నారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, తిరుపతిలో తాను చేసిన అభివృద్ధిని చూసి తనకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆత్మీయ సమావేశాల్లో బుసగాని లక్ష్మయ్యయాదవ్, కార్పొరేటర్ పుల్లూరు అమరనాథ్‌రెడ్డి, 7వ డివిజన్ అధ్యక్షుడు చిమట రమేష్, టౌన్‌బ్యాంక్ వైస్ చైర్మన్ వాసుయాదవ్, నాయకులు ఈశ్వర్‌యాదవ్, ఢిల్లీ, పురుషోత్తం, జగదీష్, నరేష్, మహేష్‌యాదవ్, శెట్టిపల్లి బత్తినబాబు, సాకం ప్రభాకర్, ఆర్యవైశ్యులు, కురబ నాయకులు పాల్గొన్నారు.





7వ డివిజన్ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న భూమన అభినయ్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అభినయ్‌రెడ్డికి హారతులు పడుతున్న మహిళలు

వైఎస్ఆర్ సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయండి



30వ డివిజన్‌లోని నాయకులతో సమావేశం నిర్వహిస్తున్న భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం : రాష్ట్రంలో పేదప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలు ప్రపంచంలోనే ఏ రాజకీయ నాయకుడూ చేయలేదని, వైఎస్ఆర్ సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు సూచించారు. తిరుపతి 30వ డివిజన్‌లోని నాయకులు, కార్యకర్తలతో ఆదివారం భూమన అభినయ్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, తిరుపతిలో తాము చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వైఎస్ఆర్ సీపీ గెలుపు కృషి చేయాలన్నారు. ప్రజలకు అన్ని రకాలుగా జగనన్న పాలనలోనే మేలు జరిగిందని, ప్రజలు సైతం జగనన్న వైపే ఉన్నారన్నారు. తిరుపతి ఎమ్మెల్యే సీటును అత్యధిక మెజారిటీతో గెలుపొంది జగనన్నకు కానుకగా అందిద్దామన్నారు. అందు కోసం పార్టీ శ్రేణులు రెండు నెలలపాటు రాత్రింబవళ్లు శ్రమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 30వ డివిజన్ కార్పొరేటర్ కల్పనా యాదవ్, అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్ బాషా, నాయకులు శ్రీనివాసులు, రవీంద్రనాథ్‌రెడ్డి, బండి మణి, కన్నయ్య, రావూస్, మురళీయాదవ్, లోకేష్, షరిఫ్మల, ఇస్మాయిల్, ప్రసన్న, గల్లా కవిత పాల్గొన్నారు.

కురబల ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి



గజమాలతో భూమన అభినయ్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న కురబ సంఘ నేతలు

తిరుపతి కల్చరల్: కురబలకు సముచిత స్థానం అందించే దిశగా వారి ఆరాధ్య దైవమైన భక్త కనకదాస విగ్రహాన్ని తిరుపతి నగరంలో ఏర్పాటు చేస్తామని, వారి ఆత్మగౌరవాన్ని పరిరస్తామని వైఎస్ఆర్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం తిరుపతి నగరంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో కురబల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూమన అభినయ్‌రెడ్డి హాజరయ్యారు. కురబ సంఘం జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఆర్.మల్లి మాట్లాడుతూ కురబ సంఘం ద్వారా ఇచ్చిన విజ్ఞప్తులను అభినయ్‌రెడ్డి నెరవేరుస్తారని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో భూమన అభినయరెడ్డికి సంపూర్ణ మద్దతుగా నిలిచి ఆయనను అధిక మెజారిటీతో గెలిపించునేందుకు కురబలందరూ సమష్టిగా కృషి చేస్తారని స్పష్టం చేశారు. రెడ్డి కుమార్, శ్రీను, నగర అధ్యక్షుడు హరినాథ్, వీరాంజనేయులు, ఆర్.రమేష్, రాజేశ్వరి, పోతప్ప, నాగ సుబ్బయ్య, రవి, శ్రీను, శంకరయ్య, రఘురాం, రెడ్డి శేఖర్, ఆదినారాయణ, రెడ్డెప్ప పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన అధికారులు



వైఎస్ఆర్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరాజులును సన్మానిస్తున్న డీఎం హరిబాబు



డీఆర్‌డీఏ పీడీ జ్యోతిని సన్మానిస్తున్న తోటి ఉద్యోగులు

తిరుపతి అర్బన్: అలిపిరి డిపో కంట్రోలర్ రాచపల్లి దేవరాజులు ఆదివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎస్.హరిబాబు మాట్లాడుతూ దేవరాజులు సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా డిపోలో ఆయన్ను అసోసియేషన్లతో సంబంధం లేకుండా ఘనంగా సన్మానించారు. తిరుపతి జిల్లాతోపాటు ఇతర జిల్లాకు చెందిన ఉద్యోగ సంఘం నేతలు హాజరయ్యారు. ఆర్టీసీ వైఎస్ఆర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా దేవరాజులు పని చేస్తున్నారు.

డీఆర్‌డీఏ పీడీ ఉద్యోగ విరమణ

డీఆర్‌డీఏ జిల్లా పీడీ జ్యోతి ఉద్యోగ విరమణ చేశారు. తిరుపతి రూరల్ ప్రాంతంలోని చిగురువాడ వద్ద ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో పీడీ జ్యోతి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ఆ శాఖకు చెందిన ఉద్యోగులు హాజరై ఆమెను సత్కరించారు. అడిషనల్ పీడీ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి దిక్సూచి మన జగనన్న



నాయకులు, కార్యకర్తలకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్‌రెడ్డి

పాకాల: దేశం గర్వించదగ్గ విధంగా ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి చెందిందని, ఆ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ సీఎం జగనన్న అని తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని దామలచెరువులో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మరింత అభివృద్ధి చెందాలంటే జగనన్న మరొక్కసారి సీఎం కావాలని, మనమంత కలసికట్టుగా పని చేసి జగనన్న సీఎం చేద్దామని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు పెద్ద పీట వేసిందని, అలాగే స్త్రీలకు, రైతులకు, విద్యా వ్యవస్థ అభివృద్ధికి నాంది వేసిందని, బావితరాల భవిష్యత్తుకు గ్యారెంటీగా నిలిచిందని కొనియాడారు. సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థను ప్రవేశ పెట్టి ప్రభుత్వ సేవలు అత్యంత సులభతరం చేసిన ఘనత కూడా మన ప్రభుత్వం చలవేనన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఒక నవశకానికి నాంది పలికారన్నారు. నీచ రాజకీయాలు చేసే వారికి, ప్రజలను ప్రలోభాలకు గురి చేసేవారికి సవాలు విసురుతూ కులం, మతం, ప్రాంతం, పార్టీ అంటూ తేడాలు లేకుండా ప్రజలంతా సమానమేనని భావించి సేవలు అందించారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో జరిగినన్ని అభివృద్ధి కార్యక్రమాలు మరెక్కడా జరగలేదని చెప్పడానికి ఏమాత్రం సంకోచం అవసరం లేదన్నారు.

చిరస్మరణీయులు సముద్రాల లక్ష్మణయ్య



స్మారక సంచికను ఆవిష్కరిస్తున్న టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి కల్చరల్: సంస్కృత పాండిత్యంతో, అపార మేధా సంపత్తితో అనేక సంస్కృత గ్రంథాలను సరళమైన తెలుగు భాషలోకి అనువదించిన మహామహోపాధ్యాయుడు సముద్రాల లక్ష్మణయ్య చిరస్మరణీయులని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఉద్ఘాటించారు. యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో ఆదివారం డాక్టర్ సముద్రాల లక్ష్మణయ్య ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా రూపొందించిన సముద్రాల లక్ష్మణయ్య స్మారక సంచికను ఆవిష్కరించి, ప్రసంగించారు. సముద్రాల సంచికను చదివానని, అందులోని ఛాయా చిత్రంలో నలుగురు కార్యదర్శులు వెనుక భాగాన ఉండడం గమనించి, ఆయనకు ఇదే సరైన గౌరవమని సంతృప్తి చెందానని తెలిపారు. తాను టీటీడీ చైర్మన్ అయ్యాక సముద్రాల లక్ష్మణయ్యను ఉపయోగించుకుంటూ తగిన గౌరవ స్థానం కల్పించాలని భావించేవాడినని, అయితే దురదృష్టవశాత్తు ఆ అవకాశం దక్కలేదని భూమన పేర్కొన్నారు. సహస్రావధాని డాక్టర్ మేడసాని మోహన్, వశిష్ఠ ఆశ్రమం స్వరూపానందస్వామి, ఏర్పేడు ఆశ్రమం సంపూర్ణానందస్వామి, సముద్రాల లక్ష్మణయ్య కుటుంబ సభ్యులు అంజమ్మ, అరుంధతి, సౌధామణి, సీపీఎం నేత కందారపు మురళి, వేమన విజ్ఞాన కేంద్రం ప్రతినిధి నాగార్జున పాల్గొన్నారు.

క్లుప్తంగా

గురప్పనాయుడు మృతికి హర్షిత్‌రెడ్డి నివాళి



గురప్పనాయుడుకి నివాళులర్పిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

తిరుపతి మంగళం: మంగళం తిరుమలనగర్ పంచాయతీలోని వార్డు మెంబర్ భారతి భర్త గురప్పనాయుడు మృతికి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి నివాళులర్పించారు. ఆదివారం తిరుమలనగర్ పంచాయతీ తుడా క్వార్టర్స్‌లోని వార్డు మెంబర్ భారతి నివాసానికి చేరుకుని ఆమె భర్త గురప్పనాయుడు మృతికి హర్షిత్‌రెడ్డి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. మీ కుటుంబానికి తాము అండగా ఉంటామని హర్షిత్‌రెడ్డి ధైర్యం చెప్పారు. హర్షిత్‌రెడ్డితో పాటు పార్టీ డివిజన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, తిరుమలనగర్ పంచాయతీ ఇన్‌చార్జ్ గుండ్రాజు శివశంకర్‌రాజు, యువనాయకుడు గుండ్రాజు వంశీకృష్ణ ఉన్నారు.

ద్విచక్ర వాహనం చోరీ

రామచంద్రాపురం: మండలంలోని నెత్తకుప్పం గ్రామానికి చెందిన చంద్రబాబు ద్విచక్రవాహనం శనివారం రాత్రి చోరీకి గురైంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు చంద్రబాబు నెత్తకుప్పం గ్రామంలోని తన ఇంటి బయట శనివారం రాత్రి అపాచీ కంపెనీ ద్విచక్ర వాహనాన్ని పార్క్ చేశాడు. ఉదయం లేచి చూడగా ద్విచక్ర వాహనం కనబడకపోవడంతో ఆదివారం ఆర్సీపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గ్రామంలో కొద్దిరోజుల క్రితం ఒక ఇంట్లో నగదు చోరీ, మరో ఇంట్లో బంగారం చోరీ జరిగినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆర్‌ఐ సులోచనమ్మ సేవలు ప్రశంసనీయం



సులోచనమ్మను సత్కరిస్తున్న ఉద్యోగులు

చంద్రగిరి: చంద్రగిరి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సులోచనమ్మ సేవలు ప్రశంసనీయమని పలువురు రెవెన్యూ అధికారులు కొనియాడారు. సులోచనమ్మ ఉద్యోగ విరమణ సందర్భంగా చంద్రగిరి వైఎస్‌ఆర్ కల్యాణ మండపంలో పలువురు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మారుతి మాట్లాడుతూ సులోచనమ్మ వీఆర్‌ఓగా, ఆర్‌ఐగా పలు మండలాల్లో ఉత్తమ సేవలు అందించారన్నారు. అనంతరం పలువురు వీఆర్‌ఓలు సుశీలమ్మ ఆర్‌ఐగా చేసిన సేవలను కొనియాడారు. డిప్యూటీ తహసీల్దార్ అమృత, మోహన్ రెడ్డి, సర్వేయర్ పురుషోత్తం, వీఆర్‌ఓలు నాగరాజు, మునస్వామి, వెంకన్న నాయుడు, అశోక్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

శ్రీవారి దర్శనానికి 24 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు నిండిపోవడంతో భక్తులు సేవా ఏటీసీహెచ్ వరకు బారులు తీరారు.శుక్రవారం అర్ధరాత్రి వరకు 79,907 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 34,037 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారికి కానుకల రూపంలో హుండీ ద్వారా రూ.4.05 కోట్ల ఆదాయం వచ్చింది. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. టికెట్లు లేని వారికి 24 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ టికెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనమవుతోంది.

వైఎస్‌ఆర్ సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయండి



30వ డివిజన్‌లోని నాయకులతో సమావేశం నిర్వహిస్తున్న భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం : రాష్ట్రంలో పేదప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలు ప్రపంచంలోనే ఏ రాజకీయ నాయకుడూ చేయలేదని, వైఎస్‌ఆర్ సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు సూచించారు. తిరుపతి 30వ డివిజన్‌లోని నాయకులు, కార్యకర్తలతో ఆదివారం భూమన అభినయ్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్‌ఆర్ సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, తిరుపతిలో తాము చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వైఎస్‌ఆర్ సీపీ గెలుపు కృషి చేయాలన్నారు. ప్రజలకు అన్ని రకాలుగా జగనన్న పాలనలోనే మేలు జరిగిందని, ప్రజలు సైతం జగనన్న వైపే ఉన్నారన్నారు. తిరుపతి ఎమ్మెల్యే సీటును అత్యధిక మెజారిటీతో జగనన్నకు కానుకగా అందిద్దామన్నారు. పార్టీ శ్రేణులు రెండు నెలలపాటు రాత్రింబవళ్లు శ్రమించాలని కోరారు. కార్పొరేటర్ కల్పనాయాదవ్, అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్ బాషా, నాయకులు శ్రీనివాసులు, రవీంద్రనాథ్‌రెడ్డి, బండి మణి, కన్నయ్య, రావూస్, మురళీయాదవ్, లోకేష్, షర్మిల, ఇస్మాయిల్, ప్రసన్న, గల్లా కవిత పాల్గొన్నారు.

అభివృద్ధికి దిక్సూచి జగనన్న



నాయకులు, కార్యకర్తలకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



వైఎస్‌ఆర్ సీపీలో చేరిన టీడీపీ సీనియర్ నాయకుడు బి.చొక్కలింగం

- జగనన్నతోనే మరింత అభివృద్ధి సాధ్యం
- ఎమ్మెల్యే చెవిరెడ్డి సేవలు, చేసిన అభివృద్ధి మరువలేనివి
- కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం.. కార్యకర్తల హామీ

పాకాల: దేశం గర్వించదగ్గ విధంగా ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి చెందిందని, ఆ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ సీఎం జగనన్న అని తుడా చైర్మన్, వైఎస్‌ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని దామలచెరువులో వైఎస్‌ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మరింత అభివృద్ధి చెందాలంటే జగనన్న మరొక్కసారి సీఎం కావాలని, మనమంతా కలసికట్టుగా పని చేసి జగనన్నను సీఎం చేద్దామని పిలుపునిచ్చారు. వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు పెద్ద పీట వేసిందని, అలాగే మహిళలు, రైతులకు, విద్యా వ్యవస్థ అభివృద్ధికి నాంది వేసిందని, బావితరాల భవిష్యత్తుకు గ్యారెంటీగా నిలిచిందని కొనియాడారు. సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థను ప్రవేశ పెట్టి ప్రభుత్వ సేవలు అత్యంత సులభతరం చేసిన ఘనత కూడా వైఎస్‌ఆర్ సీపీకే దక్కుతుందన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఒక నవశకానికి నాంది పలికారన్నారు. నీచ రాజకీయాలు చేసే వారికి, ప్రజలను ప్రలోభాలకు గురి చేసేవారికి సవాలు విసురుతూ కులం, మతం, ప్రాంతం, పార్టీ అంటూ తేడాలు లేకుండా ప్రజలంతా సమానమేనని భావించి సేవలు అందించారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో జరిగినన్ని అభివృద్ధి కార్యక్రమాలు మరెక్కడా జరగలేదని చెప్పడానికి ఏమాత్రం సంకోచం అవసరం లేదన్నారు. ప్రతీ పంచాయతీలో వైఎస్‌ఆర్ సమావేశ మందిరాలు, ఆర్‌ఓ మినరల్ వాటర్‌ప్లాంట్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, యోగా, ధ్యానమందిరాలు, బోర్లు వేయడం, పైపులైన్లు వేయడం తదితర అభివృద్ధి కార్యక్రమాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేశారన్నారు. నియోజకవర్గానికి ఇలాంటి నాయకుడు దొరకడం మన అదృష్టమని, ఆయనకు కుమారుడుగా పుట్టడం తన అదృష్టమని మోహిత్‌రెడ్డి తెలిపారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ, ప్రజా సేవకు తన జీవితాన్ని అంకితం చేస్తానని పేర్కొంటూ ప్రజలకు అభివాదం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

వైఎస్‌ఆర్ సీపీలోకి టీడీపీ సీనియర్ నాయకుడు

మండలంలోని కె.వడ్డేపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు బి.చొక్కలింగం తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో వైఎస్‌ఆర్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన చొక్కలింగానికి మోహిత్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన చొక్కలింగం మాట్లాడుతూ పార్టీ విధివిధానాలు, చంద్రగిరిలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పార్టీలకు అతీతంగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై చేరినట్లు పేర్కొన్నారు. నేటి నుంచి ఎమ్మెల్యే తనయుడు మోహిత్‌రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తానని తెలిపారు. చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, ఎస్‌ఆర్.జయదేవ్‌నాయుడు, నంగా నరేష్‌రెడ్డి, వల్లివేడు విక్రమ్‌రెడ్డి, మునీశ్వర్‌రెడ్డి, ఎంపీపీ లోకనాథం, హరిప్రసాద్‌రెడ్డి, కపిలేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, లింగయ్య, రహీం, వినాయక, ఖాజామస్తాన్, గోపి, రామ్మూర్తి, శ్రీనివాసులు, నరేష్, నర్సారెడ్డి, హసీనా, మధుసూదన్‌రెడ్డి, యతీశ్వర్‌రెడ్డి, రవి, దామోదర్‌రెడ్డి, బాబురెడ్డి, జయచంద్రారెడ్డి, వేణురెడ్డి, మునిరత్నంరెడ్డి, అన్నాబాబు, సుబ్రమణ్యం, నాగూర్, డాక్టర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య రక్షణే లక్ష్యం

- అరిగిలవారిపల్లెలో ఉచిత వైద్య శిబిరం



వైద్య సేవలు పొందుతున్న ప్రజలు

చంద్రగిరి: ప్రజల ఆరోగ్య రక్షణే తమ హాస్పిటల్ లక్ష్యమని శ్రీబాలాజీ మెడికల్ కళాశాల, హాస్పిటల్, పరిశోధన కేంద్రం మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రణీత్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పనపాకం పంచాయతీ అరిగిలవారిపల్లెలో రేణిగుంట సమీపంలోని శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో పంచాయతీలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ప్రజలు ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. వివిధ ఆరోగ్య సమస్యలపై సుమారు 150 మంది వైద్య సేవలు ఉపయోగించుకున్నారు. ఇందులో 40 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించేందుకు సోమవారం కాలేజీ బస్సు వస్తుందని అందులో వస్తే వీరందరికీ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత సేవలను అందిస్తామన్నారు. ఇందులో ఎవరైనా ఆసుపత్రిలో అడ్మిట్ కావాల్సిందే ఆరోగ్యశ్రీ ద్వారా చేర్చుకుంటామన్నారు. పరీక్షలను సైతం ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు. గ్రామంలో ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే తమ ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఉచిత మెడికల్ క్యాంపులో బీపీ, షుగర్, వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. డాక్టర్ లహరి, స్థానికులు బొజ్జ వెంకటరత్నం, దళవాయి మణి యాదవ్, పానేటి చెంగల్రాయులు, నాగభూషణం, శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్, హాస్పిటల్, పరిశోధన సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ సీపీ సభ్యులంతా కుటుంబమే

- చట్టేవారిపాళెంలో విందుకు హాజరైన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి
- పార్టీ కోసం పని చేసే వారందరికీ అండగా ఉంటాం



వైఎస్‌ఆర్ సీపీ డివిజన్ అధ్యక్షుడి కుటుంబ సభ్యులతో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

భాకరాపేట: నియోజకవర్గంలోని పార్టీ సభ్యులంతా కుటుంబ సభ్యులుగానే భావించడం తన తండ్రి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నుంచి నేర్చుకున్నామని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిన్నగొట్టిగల్లు మండలం చట్టేవారిపాళెం పంచాయతీ వంకమద్దివారిపల్లె గ్రామంలోని పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరెడ్డి ఇంట జరిగిన విందు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా విందుకు హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు. అందరితో కలసి పార్టీ విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్త కుటుంబాన్ని తమ కుటుంబ సభ్యులుగానే భావించి పని చేస్తామన్నారు. అన్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ అందించిన సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సమష్టి కృషి అవసరం అన్నారు. ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, సీడీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి, మండల అధ్యక్షుడు కొండారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



భరతనాట్యం చేస్తున్న కళాకారులు

చంద్రగిరి(తిరుచానూరు): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన భరతనాట్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. తిరుపతికి చెందిన అభినయ ఆర్ట్స్, హనుమ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో కళాకారులు నిర్వహించిన భరతనాట్యం ఆకట్టుకుంది. ఇందులో భాగంగా వివిధ పాటలకు కళాకారులు రిషిశ్రీ, అవని, వెంకట వినూత్న, మిన్నీల, శివాని, నందన, లిషిత, అక్షర, సత్యమనస్విని, భవ్యశ్రీ, భవిష్య, వసుంధర, తుషారదవళ, హర్షిత, ఊర్వశి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాటకు తగ్గ అభినయం, హావభావాలతో కళాకారులు చూడచక్కగా నృత్యం ప్రదర్శించారు. ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో వారికి అభినందనలు తెలిపారు. నాట్య గురువు సునీత, డైరెక్టర్ బీఎస్.రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులను ఏఓ ఖాదర్‌వల్లీ సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, పప్పి, వరప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయండి



రామానుజపల్లిలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర సాయుధ బలగాలు

తిరుపతి రూరల్: ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో ఆదివారం తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ తమీమ్ మహమ్మద్, ఎస్‌ఐ నాగేంద్రబాబు ఆధ్వర్యంలో రామానుజపల్లి, మల్లంగుంట, చిగురువాడ గ్రామాల పరిధిలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లను చైతన్యవంతులు చేస్తూ ఈ కవాతు చేశారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా, ప్రజల్లో ఉన్న భయాందోళన పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే ధ్యేయంగా ఈ మార్చ్‌ను నిర్వహించినట్లు సీఐ తమీమ్ మహమ్మద్ తెలిపారు.

అమ్మవారి ఆశీస్సులతో జగనన్నే సీఎం



మేదరపల్లెలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

భాకరాపేట: అమ్మవారి ఆశీస్సులతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అన్నారు. ఎర్రావారిపాళెం మండలం మేదరపల్లె శ్రీచాముండేశ్వరి అమ్మవారి తిరునాళ్లకు వైఎస్‌ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి హాజరై, అమ్మవారిని ఆదివారం సాయంత్రం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి తిరునాళ్లకు వచ్చిన భక్తులను ఆప్యాయంగా పలకరించారు.

టీడీపీ ప్రచారంలో రేషన్ డీలర్

- చర్యలకు రంగం సిద్ధం చేస్తున్న ఎన్నికల అధికారులు



ఎన్నికల ప్రచార సభలో శ్రీనివాసపురం రేషన్ డీలర్ భానుమతి(సర్కిల్లో)

తిరుపతి రూరల్: శ్రీనివాసపురం పంచాయతీలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా రేషన్ డీలర్ భానుమతి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆదివారం సాయంత్రం టీడీపీ నేతలు శ్రీనివాసపురంలో ఎన్నికల ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిబంధనలకు విరుద్ధంగా రేషన్ డీలర్ భానుమతి నేతలతో పాటు వేదికపై కూర్చున్నారు. పార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొనడమే కాకుండా వేదికపై కూర్చుని ఓ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని మాట్లాడడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డీలర్‌పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఎన్నికల అధికారులకు ఫిర్యాదులు చేశారు. ఇప్పటికే ఎన్నికల టీంలు సైతం డీలర్ హాజరును ధ్రువీకరించారు. చర్యలకు సిఫారసు చేశారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు



సెయింట్ పాల్ చర్చిలో సందేశమిస్తున్న చర్చి ఫాదర్ జీవీ పాల్ రాజు

పాకాల: మండల కేంద్రంలోని సీఎస్‌ఐ, ఆర్‌సీఎం చర్చిలతోపాటు చుట్టు పక్కల ఉన్న అన్ని చర్చిలలో ఈస్టర్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం సీఎస్‌ఐ చర్చి పాస్టర్ ప్రేమ్‌కుమార్, ఆర్‌సీఎం చర్చి ఫాదర్ ఆంథోనిరాజ్ ఏసు శిలువ వేయబడి తర్వాత 3వ రోజు పునరుత్థానం చెందిన సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి వాక్య సందేశం అందజేశారు. ప్రతీ ఒక్కరు ఏసు చూపిన మార్గంలో ప్రజలందరితో ప్రేమ, క్షమ, దయ గుణాలు కలిగి మెలగాలని సూచనలు చేశారు. పండుగను పురస్కరించుకుని చర్చిలను పువ్వులతో ప్రత్యేకంగా సుందరంగా అలంకరించారు. ఆరాధన అనంతరం అందరికి కేకులు పంచి పెట్టారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషంగా గడిపారు.

చంద్రగిరిలో...

చంద్రగిరి: ఏసుప్రభువు పునర్జన్మ గావించకుంటే క్రైస్తవమే లేకుండేదని సెయింట్ పాల్ చర్చి ఫౌండర్ బీవీ పాల్ రాజు అన్నారు. ఆదివారం స్థానిక సెయింట్ పాల్ చర్చిలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముందుగా ఏసుప్రభువు జీవిత సందేశాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ లోకానికి సకల శుభాసందేశాలను అందించి శుక్రవారం రోజున మరణించడంతో గుడ్‌ఫ్రైడేగా పిలవబడుతోందన్నారు. మూడో రోజునే తిరిగి ఆయన పునర్జన్మ పొందారని వివరించారు.



ఈస్టర్ ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు



మహిళలకు ద్రాక్ష రసం అందజేసిన తరువాత ఆశీర్వదిస్తున్న పాస్టర్ ప్రేమ్‌కుమార్

సిద్ధ ఆయుర్వేద యోగ ఉచిత వైద్య శిబిరం

తిరుపతి కల్చరల్: సేవా భారతి స్వచ్ఛంద సంస్థ, కేసువ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో రైల్వేకాలనీలోని సరస్వతి శిశుమందిర్‌లో ఆదివారం కేరళ రాష్ట్రం నుంచి విచ్చేసిన సిద్ధ ఆయుర్వేద వైద్యులతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి విచ్చేసిన వారికి వైద్యులు వెన్ను నొప్పి, మోకాళ్ల నొప్పి, మెడ, భుజాలు, కీళ్ల నొప్పులు, పక్షవాతం, కడుపు నొప్పి, గ్యాస్ సమస్య, వినికిడి లోపం తదితర ఆరోగ్య సమస్య ఉన్నవారిని పరీక్షించి వైద్య చికిత్సలు అందించారు. సేవా భారతి సమితి సభ్యులు కీర్తి వెంకయ్య, మునిరత్నం, చంద్రారెడ్డి, హేమంత్‌కుమార్, రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మునిక్రిష్ణ యాదవ్ పాల్గొన్నారు.

మోస్ట్ పాపులర్ రెస్టారెంట్ చిల్లీస్



చిల్లీస్ అధినేత అంజికి అవార్డును ప్రదానం చేస్తున్న రెడ్‌ఎఫ్‌ఎం ప్రతినిధి

తిరుపతి కల్చరల్: తిరుపతి హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ నగర అధ్యక్షుడు, చిల్లీస్ రెస్టారెంట్ అధినేత అంజిని రెడ్ ఎఫ్ఎం యాజమాన్యం మోస్ట్ పాపులర్ రెస్టారెంట్ ఇన్ తిరుపతి అవార్డుతో ఘనంగా సత్కరించింది. అవార్డు రావడంపై అంజి సంతోషం వ్యక్తం చేశారు.